ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి
16
బుధవారం 28 ఆగస్టు 2019

# జేఎన్టీయూకే, యూసీఈకేల్లో.. యూజీ, పీజీ కోర్సులివే

స్టడీ

**జేఎన్టీయూకే:** కాకినాడ జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం 2008లో ఏర్పడింది. వర్సిటీ పరిధిలో మూడు క్యాంపస్ ఇంజనీరింగ్ కళాశాలలుండగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, తూర్పు, పశ్చిమ, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలతో కలిపి మొత్తం 8 జిల్లాల్లో విశ్వవిద్యాలయానికి అనుబంధంగా 259 కళాశాలలున్నాయి. వీటిలో 221 ఇంజనీరింగ్ కళాశాలలు, 34 ఫార్మశీ కళాశాలలు, 4 ఆర్కిటెక్చర్ కళాశాలలుండగా 17 విభాగాల్లో యూజీ(అండర్‌గ్రాడ్యుయేట్) కోర్సులు, 65 విభాగాల్లో పీజీ(పోస్టు గ్రాడ్యుయేట్) కోర్సులు 8 విభాగాల్లో ఎంఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు నిర్వహిస్తున్నారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ(ఎస్‌పీహెచ్), స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ(ఎస్‌ఎఫ్‌టీ), ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్స్ రీసెర్చ్(హెచ్‌ఎస్‌ఆర్) వంటి కొన్ని విభాగాల ద్వారా జేఎన్టీయూకేలో పలు కోర్సులను నిర్వహిస్తున్నారు.

## ● యూసీఈకేలో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ(యూసీఈకే) కళాశాలలో బీటెక్‌లో ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, కంప్యూటర్‌సైన్స్ ఇంజనీరింగ్,పెట్రోకెమికల్ ఇంజనీరింగ్, పెట్రోలియం ఇంజనీరింగ్, ఐఐఎండీపీ(ఇంటర్నేషనల్‌ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ డ్యూయల్‌డిగ్రీ ప్రోగ్రాం) కోర్సులున్నాయి.




## ● పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులు

ఎంటెక్‌లో జియో టెక్నికల్ ఇంజనీరింగ్, స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, మెషీన్‌డిజైన్, క్యాడ్, క్యామ్ పవర్‌సిస్టమ్స్, అడ్వాన్స్‌డ్ పవర్‌సిస్టమ్, పవర్ ఎలక్ట్రానిక్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్ కంట్రోల్‌సిస్టమ్, కంప్యూటర్స్ కమ్యూనికేషన్స్, కంప్యూటర్‌సైన్స్ ఇంజనీరింగ్, ఐటీ, ఎంఎస్‌ఐటీ, ఎంసీఏ కోర్సులను నిర్వహిస్తున్నారు.